# వెలుగు

గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ

3వ అంతస్తు, హెర్మిటేజ్ భవనము, హిల్ ఫోర్ట్ రోడ్డు, హైదరాబాదు.


డాక్టర్. పి. క్రిష్ణ మోహన్ — ఫోన్: 23298467

ముఖ్య కార్యనిర్వహణాధికారి — ఫాక్స్: 23211848


సర్క్యులర్ నెం. 116/సెర్ప్/యస్.యస్.యు/చంద్రన్న బీమా/2016, తేది. /06/2016

విషయము: చంద్రన్న బీమా - గ్రామ సంఘాలు / పట్టణ సమాఖ్యల ద్వారా గుర్తించిన నమోదు బృందం సభ్యుల ద్వారా అసంఘటిత రంగ కార్మికులకు అవగాహన మరియు గుర్తింపు – సూచనలు – జారీచేయుట – గురించి..

-0-

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము రాష్ట్రములో అసంఘటిత రంగములో పని చేయుచున్న ప్రతి ఒక్క కార్మికుని కుటుంబానికి సామాజిక భద్రత కల్పించాలనే గొప్ప సంకల్పముతో "చంద్రన్న బీమా" పథకము ద్వారా తేది. 15/08/2016 నుండి బీమా వర్తింపు చేయాలని నిర్ణయం తీసుకోవటము జరిగినది. చంద్రన్న బీమా పదకములో నమోదయిన సభ్యులు ఆకస్మికముగా ప్రమాదముల్లకు లోనయినప్పుడు కుటుంబ సభ్యులకు ఆర్ధికముగా తోడ్పాటు కల్పించుట "చంద్రన్న బీమా పధకము" ఆశయం.

కార్మికుల వయస్సు ఆధారముగా చంద్రన్న బీమా పధక ప్రయోజనాలు:

| | 18 నుండి 59 సంవత్సరాల వయస్సు కల్గిన కార్మికులకు (బీమా వర్తింపు రూ. లక్షలలో) | | | | 60నుండి 70 సంవత్సరాల వయస్సు కల్గిన కార్మికులకు (బీమా వర్తింపు రూ. లక్షలలో) | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | PAP | PMSBY | AABY | బీమా మొత్తం | PAP | PMSBY | AABY | బీమా మొత్తం |
| ప్రమాద వశాత్తు మరణము / పూర్తి అంగ వైకల్యము | 2.25 | 2.00 | 0.75 | 5.00 | 2.25 | 2.00 | - | 4.25 |
| ప్రమాద వశాత్తు పాక్షిక అంగ వైకల్యము | 2.25 | 1.00 | 0.375 | 3.625 | 2.25 | 1.00 | - | 3.25 |
| సహజ మరణము | - | - | 0.30 | 0.30 | - | - | - | - |

కార్మికుల పిల్లల విద్యాభివృద్ధికి ఉపకార వేతనములు :

చంద్రన్న బీమా పథకంలో నమోదయిన 18 నుండి 59 సంవత్సరాల వయస్సు కల్గిన సభ్యుల పిల్లలు 9 వ తరగతి, 10 వ తరగతి, ఇంటర్మీడియట్ మరియు ఐ.టి.ఐ చదువుచున్న సమయములో పథకము ప్రారంభ నెల తర్వాత నెలకు రూ. 100/- చొప్పున కుటుంబములో ఇద్దరికి ఉపకార వేతనము మంజూరు చేయబడుతుంది.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌరుల సామాజిక మరియు ఆర్థిక స్థితిగతులపై సమాచారము సేకరించేందుకు తేది. 20/06/2016 నుండి 30/06/2016 వరకు మొదటి విడతలో మరియు తేది. 06/07/2016 నుండి 30/07/2016 వరకు రెండవ విడతలో రాష్ట్రములోని అన్ని గ్రామాలలో "స్మార్ట్ పల్స్ సర్వే" చేయటకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సర్వేలో భాగముగా ప్రతి కుటుంబములో ఉన్న అసంఘటిత రంగ కార్మికులను గుర్తించి "చంద్రన్న బీమా"పథకంలో నమోదు చేయట జరుగుతుంది.

స్మార్ట్ పల్స్ సర్వే నిర్వహించేందుకు ప్రతి 400 – 450 కుటుంబాలను ఒక ఎన్యూమరేటర్ బ్లాక్ గా గుర్తించి ఆ కుటుంబాలను సందర్శించి కుటుంబ సభ్యుల సామాజిక, వృత్తి, మరియు ఆర్థికపరమైన వివరాలు టాబ్లెట్ పి.సి లో సేకరించేందుకు జిల్లా కలెక్టర్ ప్రతి ఎన్యూమరేటర్ బ్లాక్ కు ఒక ఎన్యూమరేటర్ (గ్రామ పంచాయతీ కార్యదర్శి, వి.ఆర్.ఓ, వి.ఓ.ఎ.) ను మరియు ఒక సహాయకుని నియమించటము జరుగుతుంది.

దీనితోపాటు ప్రతి గ్రామ సమాఖ్య మరియు పట్టణ స్లం లెవెల్ ఫెడరేషన్ స్థాయిలో చంద్రన్న బీమా పై కార్మికులకు అవగాహన కల్పించటము మరియు నమోదుకై స్వయం సహాయక సంఘము మరియు వి.ఓ / యస్.ఎల్.ఎఫ్ నుండి ముగ్గురు సభ్యులతో నమోదు బృందాన్ని ఏర్పాటు చేయాలని మార్గదర్శకాలు జారీ చేయటము జరిగినది.

ప్రస్తుతము చంద్రన్న బీమా లో కార్మికుల నమోదు స్మార్ట్ పల్స్ సర్వేలో బాగముగా చేస్తున్నందు వలన ముగ్గురు సభ్యులతో ఏర్పాటయిన నమోదు బృందం సభ్యుల విధులు భాద్యతలను క్రింద సూచించటమైనది.

స్మార్ట్ పల్స్ సర్వే కోసము గుర్తింపబడిన ఎన్యూమరేటర్ బ్లాక్ (EB) ల సంఖ్యకు అనుగుణముగా నమోదు బృందాలను గుర్తించ వలసి ఉంటుంది.